## మాజీ ఎంపీపీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 24:

కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో హార్ట్ ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకొంటున్న మాజీ ఎంపీపీ ,టీడీపీ నాయకులు తాతా లీలావరప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్.పరామర్శించిన వారిలో పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ జగ్గయ్య,అయ్యప్ప ,గురపసాల అప్పారావు తదితరులు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# నేడు మచిలీపట్నంకు మంత్రి నారా లోకేష్ రాక...

## మచిలీపట్నం కృష్ణ యూనివర్సిటీకి నేడు గవర్నర్ రాక.










స్టాఫ్ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 24

కృష్ణాజిల్లా మచిలీపట్నం లో బుధవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గవర్నర్ అబ్దుల్ నజీర్ లా పర్యటన నేపథ్యంలో మచిలీపట్నంలో అధికారుల ప్రజాప్రతినిధుల హడావుడి కనిపిస్తుంది. వారు రాకను పురస్కరించుకొని ప్రధాన సెంటర్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు భారీ స్వాగతం బ్యానర్లను ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఏర్పాటు చేసిన టిడిపి కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన టిడిపి ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు ఈ సమావేశం మధ్యాహ్నం 1:00 వరకు కొనసాగగా అక్కడ ప్రజల నుండి అర్జీలు కూడా స్వీకరిస్తారని తెలుస్తుంది. దీంతో వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున మచిలీపట్నం తరలిరానున్నారు. సమావేశం అనంతరం సాయంత్రం మూడు గంటల సమయంలో లోకేష్ కృష్ణ యూనివర్సిటీలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొంటారు. మచిలీపట్నం నారా లోకేష్ పర్యటన టిడిపి నేతలలో కార్యకర్తలలో నూతన ఉత్తేజ నింప ఉంది అలాగే గవర్నర్ అబ్దుల్ నజీర్ కృష్ణ యూనివర్సిటీ లో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనడంతో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణ యూనివర్సిటీ వద్ద ఆయన రాకను పురస్కరించుకొని స్వాగతం బ్యానర్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఎక్కడ ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టారు. యూనివర్సిటీ అధికారులు కృష్ణ యూనివర్సిటీ కి వెళ్లే రహదారి గుంతల మయంగా ఉండడంతో ఆ రహదారి నీ ఆగమేగాల మీద అభివృద్ధి చేశారు కృష్ణా జిల్లాకు చెందిన ముగ్గురు ప్రముఖులకు డాక్టరేట్ ప్రధానం చేయడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 72 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ చేతుల మీదుగా అందించనున్నారు. యూనివర్సిటీ విద్యావ్యవస్థలో మెరుగుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త కోర్సులను ప్రవేశపెట్టి విద్యను అభ్యసించడంతోపాటు ప్రాక్టికల్ అవగాహన ఉండే విధముగా కోర్సులను రూపొందించడం జరుగుతుంది. కృష్ణ యూనివర్సిటీలో జరగనున్న కార్యక్రమాలు విజయవంతంలో యూనివర్సిటీ అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది ఒక ప్రక్కన మంత్రి నారా లోకేష్ మరో పక్కన గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటన నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణ ఇస్ విద్యాలయం నందు నిర్వహించనున్న స్నాతకోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎస్పీ ఆర్ గంగాధరరావు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ కృష్ణ విశ్వవిద్యాలయం ఉపకులాపతి ఆచార్య రాంజీ లు మంగళవారం సాయంత్రం పరిశీలించారు.

## చేపల వేటకు ఆటంకంగా ఉన్న ఈపురుపాలెం కాల్వలో అడ్డురాళ్లను తక్షణమే తొలగిస్తామని జిల్లా కలెక్టర్





పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 24

కాల్వను పూడ్చడానికి వేసిన రాళ్ళను తొలగించాలంటూ చేపల వేట నిలిపివేసి ఆందోళన నిర్వహిస్తున్న 9 గ్రామాలలోని మత్స్యకార ప్రతినిధులను కలెక్టర్ పిలిపించి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆ గ్రామాలలోని మత్స్యకారుల సమస్యలపై స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం ఆయన సుదీర్ఘంగా చర్చించారు. తదుపరి మత్స్యకారుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈపురుపాలెం కాల్వ సముద్రంలోకి కలిసే చోట చేపల వేట నిషేధం ప్రకటించకముందు ఎలా ఉందో ప్రస్తుతం నీటి ప్రవాహం సాగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రకటించారు. 2,500 బోట్లపై 20 వేల కుటుంబాలు ఆధారపడి చేపల వేటతో జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కాల్వ దారిని మళ్లించడానికి ఒక వ్యక్తి 500 టన్నుల ఇసుకను తొవ్వారని చెప్పారు. దీంతో పడవల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. సముద్ర తీరం వద్ద వేసిన రాళ్ల వలన పడవల అడుగుభాగం దెబ్బతింటున్నాయని చెప్పారు. ఏడాదిన్నర క్రితం జరిగిన సంఘటనపై మత్స్యకారులు ఇప్పుడు ఆందోళన చేస్తున్నారని వివరించారు. వారి జీవనోపాధికి ఎలాంటి సమస్య రాకుండా చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కాల్వ సమీపంలో ఉన్న పట్టాదారుడు ఆ కాల్వను పూడ్చడం, వరద నీరు దిగువకు వెళ్లకుండా అడ్డుకోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. తొమ్మిది గ్రామాలలోని మత్స్యకార కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన కాల్వను పూడ్చడంపై విచారిస్తామ న్నారు. కాల్వలో వరద ప్రవాహాన్ని అడ్డుకునేలా పూడ్చడంపై కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఆ కమిటీలో ఆర్డీవో, భూగర్భ గనులు, జల వనరులు, కాలుష్య నియంత్రణ మండలి, డీఎస్పీ, మత్స్య శాఖ అధికారులు, మత్స్యకార నాయకులు ఉంటారన్నారు. నెల రోజుల్లో సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. ముందుగా సమగ్ర సర్వే నిర్వహించాలని, తీర ప్రాంతం పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఆక్రమించినట్లు తేలితే సీఆర్ జెడ్ చట్టం ఉల్లంఘన కింద చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కాల్వ యథాతదంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారులపై నమోదైన కేసులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడానికి ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను సరి చేస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బోట్ల రాకపోకల పునరుద్ధరణకు చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సి ఆర్ జెడ్ చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సంయుక్తంగా సర్వే, విచారణ, దర్యాప్తు చేస్తామన్నారు. అన్ని పరిస్థితులను సాయంత్రంకల్లా అదుపులోకి తెస్తామన్నారు. మత్స్యకారులు సహకరించాలని కోరారు. ఈపురుపాలెం కాల్వను పూడ్చడంపై విచారించి బాధ్యులపై చర్య తీసుకోవాలని మత్స్యకార ప్రతినిధులు రాజశేఖర్, నాగార్జున, ఆర్ ఎం శీలం కోరారు. కొందరు వ్యక్తులు స్వలాభం కొరకు తీర ప్రాంతాలను ఆక్రమిస్తున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఘటనకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ కు మత్స్యకార ప్రతినిధులు వినతి పత్రాలను అందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, అనుబంధ శాఖల అధికారులు, మత్స్యకార ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపుల్లో భారీ అవినీతి

**- ఒక్కొక్క గ్రూపు సభ్యురాలు నుంచి రూ. 1లక్ష రుణానికి దాదాపు రూ.5,000 వసూళ్లు**

**- పలనాడు జిల్లాలో 36వేల గ్రూపులు - 3,60,000 మంది సభ్యులు**

**- లంచాల రూపంలో దాదాపు రూ. 180 కోట్లు వసూళ్లు - ఏసీబీ విచారణ జరపాల్సిన అవసరం ఉంది**



పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి, జూన్ 24

పల్నాడు జిల్లాలో డ్వాక్రా (స్వయం సహాయక సంఘాలు) గ్రూపుల పేరిట భారీ అవినీతి జరుగుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం ఏర్పాటైన ఈ సంఘాలు అధికారులు, బ్యాంకర్లు, సమైక్య నాయకులు, యానిమేటర్ల చేతుల్లో అవినీతి కేంద్రాలుగా మారాయని పిర్యాదులు వస్తున్నాయి. ఒక్కో సభ్యురాలి నుంచి అత్యధికంగా రూ.5,000 వరకు లంచంగా వసూలు చేస్తూ, ఒక్కో గ్రూపు నుంచి రూ.50,000 వరకు సేకరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీ అండదండలతో అనివార్యంగా వసూలు చేస్తున్నారని సమాచారం. పల్నాడు జిల్లాలో మొత్తం 36,000 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. ఒక్కో గ్రూపులో సగటున 10 మంది సభ్యులు ఉన్నట్లు భావిస్తే, మొత్తం సభ్యుల సంఖ్య సుమారు 3,60,000గా అంచనా వేయవచ్చు. వీటిల్లో సుమారు 10 శాతం నకిలీ గ్రూపులు (అంటే 3,600గ్రూప్ లు), 19శాతం పనిచేయని గ్రూపులు 6,840 ఉండవచ్చని అంచనా ఉంది. డ్వాక్రా గ్రూపులకు సాధారణంగా బ్యాంకులు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నాయి. పల్నాడు జిల్లాలో 36,000 గ్రూపులకు సగటున రూ.7 లక్షల రుణం మంజూరైనట్లు భావిస్తే, మొత్తం రుణాల విలువ దాదాపుగా రూ.25,200 కోట్లు. ఈ రుణాలు సక్రమంగా చెల్లించే గ్రూపులకు 7శాతం వడ్డీ రాయితీలు అందుతున్నాయి. అయితే నకిలీ మరియు పనిచేయని గ్రూపుల ద్వారా ఈ రుణాలు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.

**అవినీతి వసూళ్లు**

ఒక్కో సభ్యురాలి నుంచి రూ.5,000 లంచం వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఒక గ్రూపులో సగటున 10 మంది సభ్యులు ఉంటే, ఒక్కో గ్రూపు నుంచి రూ.50,000 వసూలవుతుంది. పల్నాడు జిల్లాలో 36,000 గ్రూపులు ఉన్నాయి కాబట్టి దాదాపు రూ.180 కోట్లు యానిమేటర్లు, సమైక్య నాయకులు, మెప్మా అధికారులు, బ్యాంకర్ల మధ్య పంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీ నాయకుల సమక్షంలో ఈ వసూళ్లు బలవంతంగా జరుగుతున్నాయనే అభియోగాలు ఉన్నాయి. ఫిర్యాదు చేయటానికి సభ్యులు భయపడుతున్నారని సమాచారం ఉంది.

**నకిలీ, పనిచేయని గ్రూపుల సమస్య**

ఒక అంచనా ప్రకారం 3,600 నకిలీ గ్రూపులు (10శాతం) మరియు 6,840 వినియోగంలో లేని గ్రూపులు (19శాతం) ఉండవచ్చు. ఈ గ్రూపుల పేరిట తీసుకున్న రుణాలు సొంత ప్రయోజనాలకు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. నకిలీ గ్రూపుల ద్వారా సుమారు రూ.2,520 కోట్లు, పనిచేయని గ్రూపుల ద్వారా రూ.4,788 కోట్లు రుణాలు దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉంది.

**చర్యలు ..:** మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మునిసిపల్ ఏరియాస్) డిపార్ట్మెంట్‌లో ఈ అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం ఇంతవరకు కఠిన చర్యలు తీసుకోలేదు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో యాంటీ-కరప్షన్ బ్యూరో కొన్ని దాడులు నిర్వహించినప్పటికీ, ఫలితాలు సంతృప్తికరంగా లేవు. పల్నాడు జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కె.హీరాలాల్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఈ సమస్యపై ఆయన దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. డ్వాక్రా గ్రూపులు మహిళల సాధికారతకు సాధనంగా ఉండాల్సినవి, అవినీతి కేంద్రాలుగా మారడం బాధాకరం. పల్నాడు జిల్లాలో 36,000 గ్రూపుల్లో అంచనా ప్రకారం 3,600 నకిలీ గ్రూపులు, 6,840 పని చేయని గ్రూపులు ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఆడిట్ నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది. నకిలీ గ్రూపులను రద్దు చేసి, రుణాల దుర్వినియోగాన్ని అరికట్టడం ద్వారా సభ్యులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 24**

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, ఎంపీడీవోలు మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రైతుల నుంచి ప్రతి ఆకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని రైతులకు తెలియపరచాలని కలెక్టర్ అన్నారు. సీఎం యాప్ లో రైతుల పేర్ల నమోదు వేగంగా చేపట్టాలన్నారు. జిల్లాలో మూడు కేంద్రాలలో బ్లాక్ బర్లీ కొనుగోలు కొనసాగుతుందని, వీటిని ఎనిమిది కేంద్రాలకు విస్తరించాలని అందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని మార్క్ ఫెడ్ ఎడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుకు 30 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరుగుతుందని, దీనిని 50 మెట్రిక్ టన్నులకు పెంచేందుకు ప్రతిపాదన తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు సూచించారు. సీఎం యాప్ లో ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరు కు చెందిన రైతులు సుమారు 3000 మంది రిజిస్టర్ అయినారని, వీరి కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని మ్యాపింగ్ చేయాలన్నారు. జిల్లాలో సుమారు 13 వేల మంది పొగాకు రైతులు ఉన్నారని, సీఎం యాప్లో 7 వేల 2వందల 70 మంది పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన అన్నారు. యాప్ లో నమోదైన రైతుల దగ్గర నుండి పొగాకు కొనుగోలుకు తేదీలను కేటాయించడమైనదని ఆయన తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు 97 మందికి కొనుగోలుకు అవకాశం కల్పించినట్లు ఆయన అన్నారు. రైతులు వారికి కేటాయించిన తేదీల్లో మాత్రమే పొగాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన అన్నారు. ఒకవేళ వారు వారికి కేటాయించిన తేదీల్లో తీసుకురాని యెడల వారికి మాన్యువల్ గా కొనుగోలుకు అవకాశం కల్పించాలని ఆయన మార్క్ ఫెడ్ అధికారులకు సూచించారు. ఈ వీక్షణ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటిసారిగా పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం 273.17 కోట్ల నిధులు మంజూరుకు అంగీకరించి, ఆ మొత్తంలో తక్షణమే 100 కోట్లు నిధులు విడుదల చేసిందని వారు తెలిపారు. పొగాకు కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు రైతులు ఖాతాలో జమవుతాయని వారు తెలిపారు. ఈ విషయాన్ని వివిధ ప్రచార సాధనాల ద్వారా రైతులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. వచ్చే సంవత్సరం జిల్లాలో ఎక్కడా కూడా బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు ఆకర్షితులయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు పొగాకు తీసుకువచ్చి నిరభ్యంతరంగా పొగాకును అమ్మ వచ్చుని వారు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ చెత్త కనిపించకుండా ఉండేందుకు జూన్ 21వ తేదీ నాటికి చర్యలు తీసుకోవాలని ఒక నిర్దిష్టమైన తేదీని నిర్ణయించడం అయినదని జిల్లా కలెక్టర్ మురళి తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్తను జిందాల్ కు తరలించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన మండస్థాయి అధికారులకు సూచించారు. కొత్తగా వచ్చే చెత్తగను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు తరలించాలని, వాటిని ఎరువులు కింద తయారుచేసి అమ్మకాలు సాగించాలని అయన తెలిపారు. ఎక్కడైనా గ్రామాల్లో చెత్త కనపడినచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, ఉప కలెక్టర్ లవన్న, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్యాంసున్, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు నిరసన బాట





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 24**

గుడివాడ లో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు నిరసన బాట పట్టారు. వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారి గోడును వెళ్ళబుచారు. హేతుభద్దీకరణ ద్వారా మిగులు ఉద్యోగుల గురించి స్పషత ఇవ్వాలని, జూ. అసిస్టెంట్ పే స్కేల్ ఇప్పించాలని, నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, ప్రమోషన్ ఛానల్ కల్పించాలని, సీనియారిటీ లిస్ట్ వదలాలని, నష్టపోయిన 9 నెలల ఎరియర్స్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్కువ జీతాలతోనే ఎక్కువ పని చేయిస్తున్నారని, సర్వేలు అని రోడ్లపై తిప్పుతున్నారని, రాత్రి పగలు లేకుండా పని వత్తిడి ఉందని తెలియజేసారు. కనీసం జీతంతో గజేటెడ్ ఉద్యోగుల నిబంధనలు సరికాదని, ప్రొమోషన్స్ పెస్కేల్ ఇచ్చిన తర్వాతే ట్రాన్స్ఫర్లు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసిడెంట్ రాజు, జనరల్ సెక్రటరీ శంకర రావు, సునీత, గణేష్, మనోజ్, రాజేష్, బాషా, పృథ్వీ, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. నిరసనలో భాగంగా గుడివాడ ఆర్డీవో,మునిసిపల్ కమీషనర్, ఎంపీడీఓ లకు వినతి పత్రాలను అందజేశారు. అధికారులు కూడా సానుకూలంగా స్పందించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తాము అని హామీ ఇచ్చారు.

## పచ్చిరొట్ట పైరుల ప్రాధాన్యతను రైతులు గమనించాలి-ఏవో బ్రహ్మ రెడ్డి





**భట్టిప్రోలు, పెన్ పవర్ జూన్ 24**

పచ్చిరొట్ట పైరుల ప్రాధాన్యతను ప్రతి రైతు గమనించి పచ్చిరొట్ట పైరుల సాగుపట్ల మక్కువ చూపాలని మండల వ్యవసాయ అధికారి బి. బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోనేటిపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట పైరులైన జీలుగ,పిల్లి పెసర, జనుము తదితర పైర్లు సాగు చేసి,అనంతరం భూమిలో కలయదున్ని భూమిని సారవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. పచ్చిరొట్ట పైర్లు సాగుచేసిన యెడల, భూమిలోని పోషకాలు పైరులకు బాగా అనుకూలంగా ఉంటుందని ఆయన తెలిపారు.అదేవిధంగా మట్టి నమూనాలను కూడా తీసి పరీక్ష చేయించి వచ్చిన పరీక్ష రిజల్ట్ ప్రకారం రసాయనక ఎరువులను మోతాదు ప్రకారం వాడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కారంకి లక్ష్మీ ప్రసన్న,టి అఖిల,వీఏ ఏ లు ఎన్ శివకృష్ణ,వి యుగంధర్,రైతులు సిహెచ్ వీరాంజనేయులు, పానుగంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సిపిఐ కారంపూడి మండల మహాసభలు


### నూతన కార్యదర్శిగా సైదా
### సహాయ కార్యదర్శిగా చిన్న కోటిరెడ్డి



**కారంపూడి, జూన్ 24 (పెన్ పవర్)**

సిపిఐ కారంపూడి మండల మహాసభలు జూన్ 23న అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం మండల కొత్త కమిటీ ఎన్నికలు నిర్వహించగా, ఏక్ సైదా మండల కార్యదర్శిగా, ఎం. చిన్న కోటిరెడ్డి సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ, పార్టీపై నమ్మకంతో మళ్లీ పదవి అప్పగించినందుకు సభ్యులకు విప్లవ ధన్యవాదాలు తెలుపుతూ, పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. కారంపూడిలో రేషన్, పెన్షన్, ఇళ్ల స్థలాల సమస్యలపై ఎర్రజెండా ముందుండి నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. రాము, మాచర్ల నియోజకవర్గ నేత మేకపోతు శ్రీనివాసరెడ్డి, మాచర్ల పట్టణ కార్యదర్శి బాబురావు పాల్గొన్నారు.

## దళితుల భూములు ఆన్లైన్ చేయని కారంచేడు తాసిల్దారిపై కలెక్టర్కు ఫిర్యాదు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 24:**

కారంచేడు పరిధిలోని ఎస్సీ కార్పొరేషన్ భూములను ఆన్లైన్ చేయని కారంచేడు తహసిల్దార్ పై బాపట్ల జిల్లా కలెక్టర్ మురళికి ఫిర్యాదు చేసినట్లు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు తెలిపారు మంగళవారం బాధిత మహిళలతో కలిసి తహ సిల్దార్ నాగరాజును తహ సిల్దార్ కార్యాలయంలో కలిసి భూముల ఆన్లైన్ విషయంపై చర్చించారు. కారంచేడు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 1228 29 సర్వే నెంబర్లలో 13 మంది చీ రాలకు చెందిన మహిళలకు ఒక్కొక్కరికి 47 సీట్లు చొప్పున ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం ద్వారా 2005వ సంవత్సరంలో భూమిని ప్రభుత్వం కొని రిజిస్ట్రేషన్ చేయించింది అన్నారు. కానీ కొంతమంది 2011లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అన్నారు. కానీ సదరు భూమి కూడా రిజిస్ట్రేషన్ అయ్యే నాటికి కూడా ప్రభుత్వ తనకాలోని ఉందన్నారు. ప్రభుత్వ అప్పు తీరకుండా ఉండదన్నారు. 9/77 చట్టం ప్రకారం రెండుసార్లు భూమి అమ్ముకున్నప్పటికీ సదరు అమ్మకపు ప్రక్రియను రద్దు చేసి తిరిగి అదే లబ్ధిదారులకు ఉంటుందన్నారు. మూడోసారి మరల అమ్మితే అప్పుడు మాత్రమే మరొక ఎస్సి లబ్ధిదారునికి ఇవ్వవలసి ఉంది అన్నారు కావున 2011వ సంవత్సరంలో చీరాల సభ రిజిస్టర్ కార్యాలయంలో దొరికిన అక్రమ రిజిస్ట్రేషన్ చట్ట విరుద్ధమన్నారు. ఈ క్రమంలో జీవో నెంబర్ 51 ద్వారా ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీల బకాయిలను రద్దు చేసింది అన్నారు. అలాగే ఎవరికైతే భూమి కొనుగోలు పథకం ద్వారా భూమిని ఇచ్చారో సదరు లబ్ధిదారులకు కార్యాలయంలో పాస్బుక్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తుంది అన్నారు కానీ ప్రకాశం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సదరు ఆదేశాలను అమలు చేయక అక్రమ కొనుగోలుదారులతో కుమ్మక్కై చాలా కాలం ఆన్లైన్ చేయలేదు అన్నారు. 2005వ సంవత్సరంలో అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయకుండా హడావుడిగా మొక్కుబడిగా ఎస్సీల భూమి కొన్న అక్రమ బినామీ దారులతో కుమ్మక్కయ్యారన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ నిషేధిత జాబితాలో 22 ఏ లో ఉన్న సదరు భూములను తొలగించి రిపోర్ట్ పంపాలని బాపట్ల రిజిస్టర్ మరియు చీరాల సబ్ రిజిస్టర్ను ఆదేశించారు అన్నారు. 2005లో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే నెంబర్ తప్పుగా నమోదు అయిందని మరల వివరణ ఇవ్వాలని చీరాల సబ్ రిజిస్టర్ను మరియు బాపట్ల జిల్లా రిజిస్టర్ ఆదేశించిందన్నారు. తాము జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఫైలు కదిలింది అన్నారు. కారంచేడు తాసిల్దారు వారు ఈ కేసు హైకోర్టులో పెండింగ్లో ఉందని కొంతకాలం కాకమ్మ కథలు చెప్పారన్నారు. అక్రమ బినామీ దారులతో కుమ్మక్కై రెవెన్యూ రిపోర్ట్ పేరుతో భూమి మీద ఎవరు సాగు చేస్తున్నారు హక్కు ఎవరికి ఉందని విచారణ పేరుతో బాధిత మహిళలను వేధించారు అన్నారు. చివరకు ఈరోజు సర్వే నెంబరు విచారణ తెలుపుతామని మండల సర్వేలు, ఆర్ ఐ, వీఆర్వోలను పంపకుండా కేవలం అసిస్టెంట్లను పంపించి రెవెన్యూ నాటకం రక్తి కట్టించాడన్నారు. కావున చీరాలకు చెందిన దళిత మహిళల భూములను ఆన్లైన్ చేయకుండా కొర్రీలు వేస్తూ అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఇతర కులాల వారితో కుమ్మక్కైన కారంచేడు తహసీల్దారు నాగరాజుపై చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళికి మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. బాపట్ల జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో భూమి కొనుగోలు బాదిత మహిళలతోపాటు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే పై వస్తున్న ఆరోపణలపై పర్రె కోటయ్య ఫైర్

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్24**



స్థానిక ఎమ్మెల్యే పై వస్తున్న అసత్య ఆరోపణలను జై భీమ్రావు పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం 1,80,000 మంది ఓటర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి యొక్క పరువుకు భంగం కలిగేలా ఓ ప్రముఖ ఛానల్లో వచ్చిన న్యూస్ చాలా కలవరం పుట్టించింది. ప్రజాస్వామ్యంలో మీడియాకు ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. మీడియా అనేది ప్రజాస్వామ్యం లో నాలుగో స్తంభం. సుప్రీంకోర్టు కూడా మీడియాకు మీడియా ప్రతినిధులకు ఎంతో స్వేచ్ఛను ఇచ్చింది వార్తలను ప్రచురింప చేయడానికి సత్యాన్ని ప్రజల్లో తీసుకెళ్లడానికి .. స్వేచ్ఛను ఇచ్చిందని దాన్ని అల్పగా తీసుకొని అసత్య ఆరోపణలను వేయటం అది సరికాదని వెంటనే ఆ వీడియోలను గూగుల్ నుంచి తొలగించాలని జై భీమ్రావు పార్టీ తరఫున పర్రికోట డిమాండ్ చేస్తున్నాడు ఊహాజనితమైన వార్తలతో నియోజకవర్గ ప్రజల యొక్క ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయటంపై ఒక ప్రజా ప్రతినిధిగా పోటీ చేసిన వ్యక్తిగా తీవ్రంగా ఖండిస్తున్నాను. భవిష్యత్తులో ప్రజలు నాకు అవకాశం ఇస్తే ఇలాంటి అసత్య ఆరోపణలు ఊహాజనితమైన వార్తలు పునరావృతం కాకూడదని ఉద్దేశంతో ఈరోజు మీ ముందుకు రావడం జరిగింది. సూర్యునిపై ఉమ్ము వేయాలనుకుంటే అది తిరిగి మన మీదే పడుతుంది... ఈరోజు బాపట్ల ప్రజా ప్రతినిధి పై విమర్శలు ఆ చందం గానే ఉన్నాయని మీకు గుర్తు చేస్తున్నాను.

## శ్రీరామప్ప దేవాలయంలో మాసశివరాత్రి ప్రత్యేక పూజలు

### భక్తులకు అన్నప్రసాద పంపిణి



**మాచర్ల రూరల్: జూన్ 24 (పెన్ పవర్ న్యూస్)**

మాసశివరాత్రిని పురస్కరించుకోని స్థానిక శ్రీ రామప్పదేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలను నిర్వహకులు నిర్వహించారు. శ్రీరామప్ప దేవాలయంలో స్వామి వారికి ఉదయం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, అమ్మవార్లకు కుంకుమ పూజ గావించారు. అనంతరం శ్రీ గణపతి హోమము, శ్రీ లక్ష్మీ గణపతి హోమము, శ్రీ పార్వతీ పరమేశ్వర హోమము, శ్రీ గాయత్రీ హోమము, శ్రీ లక్ష్మీనారాయణ హోమము, శ్రీ రుద్ర హోమము, శ్రీ సరస్వతి బ్రహ్మదేవుని హోమము, శ్రీ మృత్యుంజయ హోమము, శ్రీ నవగ్రహాల హోమము, శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి హోమము, శ్రీ ఆంజనేయస్వామి హోమాలను యాజ్ఞికులు భువనగిరి తులసిరామ్ శర్మ నిర్వహించారు. అనంతరం పూజ, హోమ కార్యక్రమాలలో పాల్గోన్న వారికి, ఇతర భక్తులకు తీర్థ ప్రసాదాలను, అన్న ప్రసాదాలను వంపిణీ చేశారు. కార్యక్రమాన్ని కంభంపాటి యల్లమంద, తుమ్మేపల్లి సత్యనారాయణ, తుమ్మేపల్లి అంకేశ్వరరావు, మంజుల, కొత్తమాచు రవికుమార్, లక్ష్మి, షరాబు వెంకటరత్నం, గోపవరపు చెన్నకేశవరావు, వందిరి సాంబశివరావు, వేముల మంగమ్మ, కొత్త సుబ్రమణ్యం, కుమారి, విడేల ఉషారాణి, సూడ పావని, అనూష, చిన్ని ధనలక్ష్మీ, శశికళ, జక్కా పుష్పలత తదితరులు పాల్గోన్నారు.

## ఏపీయు డబ్ల్యూ జె.36వ రాష్ట్ర మహాసభలలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 24:**

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే 36వ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లు, ఐజెయూ సభ్యులు పలువురు వక్తలు కృత్రిమ మేధా - సామాజిక మాధ్యమాలు- వాస్తవాల నిర్ధారణ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు నీ పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, ఫార్మర్ కౌన్సిల్ మెంబర్ మస్తాన్ వలి, జిల్లా కమిటీ మెంబర్ అల్లాబక్షు, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట కార్యదర్శి షేక్ దరియా వలి ఆధ్వర్యంలో 25 మంది ఈ సెమినార్ కు వెళ్ళటం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ తో పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సెక్రెటరీ షేక్ దరియావలి మర్యాదపూర్వకంగా కలిశారు.

# సంతమాగులూరు మండలంలో ట్రిపుల్ ఐటీకి ఆరుగురు విద్యార్థులు ఎంపిక

## - మక్కెనవారిపాలెం పాఠశాలకు నాలుగు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులు








**పెన్ పవర్,జూన్ 24, సంతమాగులూరు**

మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కాగా ఒకటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒకటి కస్తూర్బా గాంధీ పాఠశాల రెండు ప్రైవేటు పాఠశాలల్లో అత్యధికంగా విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా ఇందులో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలోని ఆరుగురు విద్యార్థులు సీట్లు సాధించారు. ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించిన విద్యార్థులు మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన నలుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీట్లు సాధించి ప్రత్యేకత చాటుకున్నారు. అలానే మిగిలిన రెండు సీట్లు రెండు గ్రామాలలోని ఉన్నత పాఠశాలలు ఒక్కొక్కటి విజయం సాధించారు. మక్కెన వారి పాలెం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన రాగ నాగాంక్షిత, కొమ్మలపాడు గ్రామానికి చెందిన విద్యార్థులు ఎస్.కె ఉమర్ , ఎస్.కె ఖాదర్ మస్తాన్, శివాజీ లకు, కుందుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తోట జయలక్ష్మి, చవిటి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొర్రపాటి విజయ రాణి లకు ట్రిపుల్ ఐటీలలో ఎంపిక అయినట్లు మండల విద్యాశాఖ అధికారులు వేమవరపు కోటేశ్వరరావు మరియు దార్ల దినేష్ కుమార్ లు తెలిపారు . ఆరుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ కాలేజీలలో సీట్లు లభించడం పట్ల మండలంలోని అధికారులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు విద్యార్థులను, వారి తల్లి దండ్రులకు అభినందనలు తెలిపారు. మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థినులు ట్రిపుల్ ఐటీ కళాశాలలో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుత ఉపాధ్యాయులు లక్కెపోగు నరేంద్ర కుమార్, ధూపాటి పాపయ్య, నూనె మహేష్ బాబు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మదీనా, తన్నీరు శ్రీనివాసరావు గ్రామ పెద్దలు సహచర విద్యార్థినీ విద్యార్థులు తదితరులు అభినందనలు తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో దోపిడీపై తల్లిదండ్రుల ధర్నా

## విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన







**మచిలీపట్నం, జూన్ 24 (పెన్ పవర్):**

ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫాం, పుస్తకాలు, పెన్నులు, షార్నర్ వంటి చిన్నచిన్న వస్తువులపై వర్తిస్తున్న అధిక ధరలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులు మచిలీపట్నంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఇప్పటికే డీఈవో రామారావుకు వినతిపత్రం సమర్పించి 12 రోజులు గడుస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. “చెప్పిన దున్నపోతు మీద వాన కురిసినట్లు అధికారుల స్పందన లేదు” అంటూ తల్లిదండ్రులు వాపోయారు. తల్లిదండ్రుల ఆరోపణల ప్రకారం, కొందరు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు చిన్న చిన్న స్టేషనరీ వస్తువులు కూడా మార్కెట్ ధరలకంటే రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నాయి. ఇది విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెంచుతోందని పేర్కొన్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే స్కూళ్లపై తనిఖీలు చేపట్టాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే ఉద్యమాన్ని ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.

# యువత పోరు చేసే అర్హత వై.సి.పీ కి లేదు మొవ్వ శరత్ చంద్ర బాపట్ల పార్లమెంట్ టీ. యన్.యస్.యఫ్ అధ్యక్షులు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 24**

యువతను అన్ని విధాలా దగా చేసిన వై ఎస్ ఆర్ పార్టీ యువత సమస్యలపై పోరు చేసే అవసరం లేదని ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న యువత కూటమి ప్రభుత్వం వచ్చాక నారా లోకేష్ పాలనలో చాలా సంతోషంగా ఉన్నారన్నారు.గత తెలుగుదేశం పార్టీ హయాం లో నారా చంద్రబాబు ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే 2019 లో వై .సి.పి వచ్చాక నిర్దాక్షిణ్యంగా ఆపేశారని అలాగే 2023-2024 సంవత్సరం లో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 3400 కోట్లు బకాయిలు పెడితే ఆ బాకీ తీర్చింది కూటమి ప్రభుత్వం అని అన్నారు.వై. సి.పి ప్రభుత్వం లో విద్యార్థులను నిరుద్యోగులను మోసంచేసిన మీకు ఫీజు పోరు చేసే అర్హత జగన్ రెడ్డి కి వై.సి.పి పార్టీ కి లేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనలో మెగా డి.ఎస్.సి 16400 పోస్ట్ లు అలాగే కానిస్టేబుల్ పోస్టులు, రాష్ట్రానికి పెద్ద పెద్ద కంపెనీ ల పెట్టుబడుల ద్వారా 200000 ఉద్యోగాల కల్పనే ధ్యేయం గా నారా లోకేష్ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఈ రాష్ట్రం లో యువత చాలా సంతోషం గా ఉన్నారని అన్నారు.



# 2047 నాటికి వికసిత భారత్ బీజేపీ లక్ష్యం..

## మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నడ్డి నాగమల్లేశ్వరి యాదవ్..

**పెన్ పవర్, గుంటూరు, జూన్ 24.**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, నాలుగో మండల అధ్యక్షులు వక్కలగడ్డ తిరుమలరావు అధ్యక్షతన వికసిత భారత్ సంకల్పసభ అరండల్ పేటలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన నాగమల్లేశ్వరి మాట్లాడుతూ భారత ప్రధానిగా నరేంద్రమోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా వికసిత భారత సంకల్ప సభలను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ 11ఏళ్ళ పాలనలో మోడీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, మోడీ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాలతో మన దేశం ప్రపంచంలో 4వ ఆర్థిక శక్తిగా ఎదిగింది అని తెలిపారు. ముఖ్యంగా మహిళల ఆత్మ గౌరవం నిలిపెందుకు త్రిపుల్ తలాక్ రద్దు, వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం, జనధన్ ఖాతాలు వంటివి అమలు చేశారని తెలిపారు. 400 ఏళ్ళ నుంచి పరిష్కారం కాని అయోధ్య సమస్యను అందరి ఆమోదంతో రాజ్యాంగం ప్రకారం పరిష్కరించారని కొనియాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ మోడీ అనుసరించిన విదేశీ దౌత్య విధానాలు, రాజ నీతిజ్ఞత, అవినీతి రహిత పాలన, కోవిడ్ సమయంలో ఉచిత వ్యాక్సిన్ దేశ ప్రజలతో పాటు ఇతర దేశాలకు అందచేశారని, టెక్నాలజీ ఉపయోగించుకుని ఇతర దేశాలకు ఆయుధాలను, టెక్నాలజీ ని ఎగుమతి చేసే స్థితికి భారత్ దేశాన్ని చేర్చటం పలు నిర్ణయాలు మన దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టాయని అన్నారు. మాజీ శాసనసభ్యులు బీజేపీ సీనియర్ నాయకులు దారా సాంబయ్య మాట్లాడుతూ బీజేపీ వ్యవస్థాపకులలో ఒకరైన శ్యామాప్రసాద్ ముఖర్జీ కన్న కలలు ఆర్టికల్ 370 రద్దుతో మోడీ నెరవేర్చారని, ఆమహనీయుని ఆత్మ బలి దానానికి వృధా కానీయకుండా మోడీ 70ఏళ్ళ నుండి రావణ కాష్టంగా రగులుతున్న జమ్మూ కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిస్కారం చూపారని కొనియాడారు. కార్యక్రమ కో కన్వీనర్ మంత్రి సుగుణ మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం ప్రధాని అనేక పథకాలను ప్రవేశపెట్టారని, పలు పథకాలను వివరించారు. అనంతరం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్ 2047 వికసిత భారత సంకల్ప సభ ప్రతిజ్ఞ ను చేయించారు. నాలుగవ మండల అధ్యక్షులు తిరుమలరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెద్దింటి శ్రీకృష్ణ చైతన్య, మంత్రి సుగుణ, రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెలగలేటి గంగాధర్, దర్శనపు శ్రీనివాస్, దారా అంబేద్కర్, బజరంగ్ రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు మంచళ్ళ అశోక్, కార్యదర్శి నాగ మనోహర్, చేగు నాగేశ్వరరావు, మండల మాజీ అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్, పద్మనాభుని రమాదేవి, మిట్టపల్లి ప్రసాద్, తాడికొండ కృష్ణమూర్తి, కేశానుపల్లి శ్రీరామ్, అట్లూరి ధనుంజయ్, జితేంద్ర గుప్తా, కేసంశెట్టి చంద్రశేఖర్, బేతపూడి రమేష్, రమణ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఫణి కిరణ్ మృతి పట్ల జర్నలిస్టుల ఘన నివాళి

## అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర -మచిలీపట్నంలో వేదన వెల్లివిరిసిన దృశ్యం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ మచిలీపట్నం, జూన్ 24**



ప్రముఖ స్థానిక రిపోర్టర్ ఫణి కిరణ్ (40) మృతి పట్ల జర్నలిస్టు సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. కాకినాడలో బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన ఫణి కిరణ్‌కు మంగళవారం మచిలీపట్నంలోని ఇంగ్లీష్ పాలెంలో అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో జర్నలిస్టులు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. చిన్న వయస్సులోనే జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టి ప్రజల సమస్యలపై కలం నడిపిన ఫణి కిరణ్ మృతి జర్నలిస్టు సోదరులకు తీరని లోటుగా నిలుస్తుందని విలేకరులు వ్యాఖ్యానించారు. ఫణి కిరణ్ గతంలో బ్రెయిన్ స్ట్రోక్ నుంచి కోలుకున్నప్పటికీ, ఇటీవల మళ్లీ అనారోగ్యం బారినపడి తుది శ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రజల మధ్య తిరుగుతూ వారి బాధలు అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా నిబద్ధతతో పనిచేసిన ఫణి కిరణ్ చిరస్మరణీయుడిగా మిగిలిపోతారని, ఆయన సేవలకు జర్నలిస్టు వర్గం ఎప్పటికీ రుణపడి ఉంటుంది అని సహచరులు పేర్కొన్నారు. పెన్ పవర్ సంస్థ తరపున ఫణి కిరణ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాం.

# అట్టహాసంగా గుంటూరు పట్వా అసోసియేషన్ ఎన్నికల్లో పోలింగ్... పట్వా ఎన్నికల కమిటీ...

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 24**

గుంటూరు జిల్లాపట్వా సభ్యులకు ఎన్నికల ఫలితాల సమాచారము మన అసోసియేషన్ ఎన్నికలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు మన పట్వా అసోసియేషన్ ఆఫీసు నందు( ఆరవ లైను, అరండల పేట, సాయిలోక్ కాంప్లెక్స్, క్యాపిటల్ కలర్ ల్యాబ్ పైన) జరిగిన పోలింగ్ లో ఫలితాలు కోశాధికారిగా టంకశాల హరిబాబు విజయం సాధించారు.అధ్యక్షునిగా, నిమ్మగడ్డ సతీష్ కుమార్, ఉపాధ్యక్షునిగా షేక్ ముజబుల్ రెహమాన్, ప్రధాన కార్యదర్శిగా మాటూరి రవికుమార్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ అహ్మద్ షరీఫ్ గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇట్లు ఎన్నికల కమిటీ..



# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జోన్ 24**

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలనికర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎన్ విజయ అన్నారు. మంగళవారం కర్లపాలెం ప్రాథమిక మోడల్ పాఠశాల కి నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలకు ఆ పాఠశాల సిబ్బంది వారికి స్వాగతం, వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయటానికి ఉపాధ్యాయ కృషి చేయాలని అన్నారు. తదుపరి సదరు ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు, కే. విమలమ్మ, డి ఎల్ ప్రసన్నలక్ష్మి, ఎం ఇందుమతి తదితరులు పాల్గొన్నారు. ఇందుమతి ని సన్మానిస్తున్న ఎంఈఓ పాఠశాల సిబ్బంది.

# హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించిన పిడి రవీంద్ర



**మాచర్ల : జూన్ 24 (పెన్ పవర్ న్యూస్)**

లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని హౌసింగ్ పి.డి బిఏ రవీంద్ర కోరారు. మంగళవారం పట్టణ పరిధిలోని హౌసింగ్ లేఅవుట్లను ఆయన పరిశీలించారు. అనంతరం పిడి రవీంద్ర మాట్లాడుతూ లేఅవుట్లలో బోర్లు మొరాయించి, నీటి సమస్య ఉన్నట్లు గుర్తించామన్నారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాల విషయంలో సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు హౌసింగ్ అధికారులకు తెలియజేయాలన్నారు. నిబంధనలకు లోబడి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. పట్టణంలో 21 లేఅవుట్లకు గాను 41 80 ఇల్లు మంజూరైనట్టు తెలిపారు. వాటిలో 900 ఇళ్ళు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగతావి వివిధ దశలలో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. నిర్మాణాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్న డి.ఈ, ఏ.ఈ లను ఆయన అభినందించారు. పిడి రవీంద్ర వెంట డి.ఈ బాలాజీ నాయక్, ఏ.ఈ సాతులూరి మరియదాసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన దాత నారాయణ




**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 24**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతను కల్పిస్తూ అనేక విధాలుగా విద్యను ప్రోత్సహిస్తున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు గాత్రం నారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మండల పరిషత్ ఉర్దూ పాఠశాలలో నీ విద్యార్థులకు అయ్యప్ప సాయిరాం స్వీట్స్ అధినేత,టిడిపి నాయకులు గాత్రం నారాయణ రూ 5వేల విలువగలిగిన నోట్ పుస్తకాలు,తదితర సామాగ్రిని విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తనకున్న దానిలో విద్యకు తోడ్పాటు నందించాలనే ఉద్దేశంతో పలు పాఠశాలలలో తన శక్తికి తగిన విధంగా నోట్ పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు తదిత సామాగ్రిని అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖలీలుల్లా, విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త పసుపులేటి శివరామ ప్రసాద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

## -ఎంపీ వల్లభనేని బాలశౌరి -ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా కన్స్యూమర్ కమిషన్ మీడియేషన్ సెంటర్ భవనాన్ని ప్రారంభించిన ఎంపీ..వల్లభనేని







**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,మచిలీపట్నం,జూన్, 24**

వినియోగదారుల హక్కులు, అందుకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు.

మంగళవారం నగరంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమీపంలో ఉన్న జిల్లా వినియోగదారుల ఫోరం కోర్టు ప్రాంగణంలో ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా కన్స్యూమర్ కమిషన్ మీడియేషన్ సెంటర్ భవనాన్ని ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ న్యాయవ్యవస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అవసరమైన వసతులు కల్పించిన పక్షంలో వ్యవస్థలు సమర్ధవంతంగా పనిచేస్తాయన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా వినియోగదారుల కమిషన్ కు మీడియేషన్ సెంటర్ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు ఎంపీ నిధులను మంజూరు చేశామన్నారు. న్యాయాధికారుల అభ్యర్థన మేరకు కోర్టుకు రహదారిని నిర్మించే ప్రతిపాదనపై మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా త్వరలో నగరంలోని జిల్లా కోర్టును సందర్శిస్తామని, బార్ అసోసియేషన్ భవన నిర్మాణాన్ని చేపట్టడంతో పాటు న్యాయవాదుల సౌకర్యార్థం అత్యుత్తమ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారుల చట్టాలపై ఇటు ప్రజలతోపాటు వస్తు ఉత్పత్తిదారులకు సైతం అవగాహన కల్పించాలని, తద్వారా తప్పిదాలకు ఎటువంటి ఆస్కారం ఉండదన్నారు. అదేవిధంగా నగరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టామని, త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభిస్తామని ఎంపీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షుడు దొమ్మేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంలో ఎంపీ, జిల్లా కన్స్యూమర్ కమిషన్ ప్రెసిడెంట్ కృషి అభినందనీయమన్నారు. మీడియేషన్ సెంటర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించినందుకు ఎంపీకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ అవగాహన లోపంతో వినియోగదారులు తమ హక్కులను వినియోగించుకోవడంలో వెనుకబడి ఉన్నారని, సంబంధిత చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. మచిలీపట్నం అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను రప్పిస్తూ ఎంపి నిత్యం శ్రమిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా కన్స్యూమర్ కమిషన్ చైర్మన్ నందిపాటి పద్మారెడ్డి మాట్లాడుతూ మీడియేషన్ సెంటర్ భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని అభ్యర్థించిన వెంటనే ఎంపీ నిధులను తక్షణం మంజూరు చేసి ఆదుకున్నారన్నారు. కక్షిదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మీడియేషన్ సెంటర్ ఇరు వర్గాల మధ్య రాజీ కుదుర్చుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వినియోగదారుల చట్టం 2019 పట్ల అవగాహన కల్పిస్తూ, చట్టంలోని ప్రయోజనాలను వివరించారు. కొన్న వస్తువుకు నష్టం వాటిల్లినప్పుడు వినియోగదారుడు వస్తువు కొన్న ప్రాంతానికి వెళ్లకుండానే ఉన్న ప్రాంతంలోనే ఫిర్యాదు చేసే వెసులుబాటు ఉందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్సీ డి ఆర్ సి రిజిస్ట్రార్ శిరోభూషణం శ్రీనివాస్, జిల్లా కన్స్యూమర్ కమిషన్%--%2, విజయవాడ, చైర్మన్ ఎన్ చిరంజీవి, వినియోగదారుల కమిషన్ %--%1 సభ్యురాలు శ్రీలక్ష్మీ రాయల, వినియోగదారుల కమిషన్ %--%2 సభ్యులు ఏవీ రమణ, ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సుధాకర్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సోము కృష్ణ మూర్తి, న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద్ర కార్యక్రమం...

కోడెల శివప్రసాద్ రావు స్టేడియం నందు స్వచ్ఛంద్ర కార్యక్రమం





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 24**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో కోడెల శివప్రసాద్ రావు స్టేడియం నందు మంగళవారం స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు చీపురు పట్టి చెత్తను ఉడిచారు స్టేడియం ప్రాంగణంలోని గడ్డిని, పిచ్చి మొక్కలను తోలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛభరత్ స్వచ్ఛంద కార్యక్రమాల్లో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలో ప్రతి రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం లో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని రాబోయే రోజుల్లో కోడెల స్టేడియంకు పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమలు చేసేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే అంటే ప్రజలకు సేవ చేయడమని అధికారం అనుభవించడం కాదాని విపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న నా ఎజెండా ప్రజల సంక్షేమమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, మాజీ చైర్ పర్సన్ నాగసారపు సుబ్బరాయ గుప్తా, రంగిశెట్టి రామకృష్ణ, మిరియాల వెంకటసుబ్బమ్మ, కపిలవాయి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్ శానిటరీ ఇన్స్పెక్టర్లు కార్యకర్తలు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

# ఐలవరం విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి 9 మంది ఎంపిక




**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్ 24**

భట్టిప్రోలు మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 9 మంది ఐఐటి కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్ రావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 మంది విద్యార్థినీ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సారానికి గాను ప్రకటించిన ఐ ఐఐటి సీట్లు పొందిన విద్యార్థులు మూడు క్యాంపస్ లలో లభించాయన్నారు. నూజివీడు క్యాంపస్ కు జీ తేజస్విని ఎంవీఎస్ మౌనిక పి కుసుమ శ్రీదీప్తి నాగ కౌసల్య,ఒంగోలు క్యాంపస్ కు వి,మేఘన వి లక్ష్మణ్ ఎం జ్వలిత, ఆర్కే వ్యాలీ క్యాంపస్ కు వి.శృతిహాసిని,యల్ సుశైలి లు సీట్లు పొందినట్లు ఆయన తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యయులు మాచర్ల మోహన రావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ పి దుర్గాదేవి, సర్పంచ్,ఎంపిటిసి, పెద్దలు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# నా కుమారుడి ఆచూకీ తెలపండి సారు.!

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 24:**

మండలంలోని గురిజవోలుకు చెందిన కోటేశ్వరమ్మ తన కుమారుడు ఆచూకీ తెలపాలని ఎస్పీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేసింది. తమ గ్రామానికి చెందిన ఓ యువతని తన కుమారుడు విజయ్ కుమార్ ప్రేమిస్తున్నాడని ఇది ఇష్టం లేని యువతి తల్లిదండ్రులు ఆమెను దొండపాడులో ఉంచారని చెప్పింది. యువతి రమ్మని చెప్పడంతో విజయ్ కుమార్ వెళ్లాడని, తిరిగి రాలేదని వాపోయింది. ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది.



# అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు మరియు వంట సామాగ్రి పంపిణి -ఎమ్మెల్యే గళ్ళా మాధవి







**పెన్ పవర్, గుంటూరు, జూన్. 24.**

ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు 24వ డివిజన్ అంకమ్మ నగర్ లోని అంగన్వాడి స్కూల్ నందు నియోజకవర్గంలోని 150 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు మరియు వంట సామాగ్రి పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి, కిట్ లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణి చేసారు. తొలుత ప్రీ స్కూల్ విద్యను ముగించుకొని వెళ్తున్న బాలలకు వినూత్నంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ను జరుపుకొని సర్టిఫికెట్లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి అందజేశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ స్కూళ్లలో గ్యాస్ కొరతను అధిగమించేందుకు ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్), ఇతర సామాగ్రినిని అందిస్తున్నదని, ఇందులో భాగంగా నేడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 150 అంగన్వాడీ కేంద్రాలకు 10వేలు విలువ చేసే వంట సామాగ్రిని అందజేయటం జరిగింది. అంగన్వాడీ స్కూళ్లలో మెరుగయిన వసతులు కల్పించటం కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యరాణి కృషి చేస్తున్నారని, అదేవిధముగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో లక్షలాది మంది తల్లులకు తల్లికి వందనం ద్వారా లబ్ది చేకూర్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, సరోజినీ, మేరీ, కార్పొరేటర్ అడకా పద్మావతి, రాజీవ్ ఆనంద్, చెంబేటి మణికుమారి, లామ్ నవమి, గాడిదపాటి కోటేశ్వరావు, కామినేని చంద్ర, ముత్తినేని రాజేష్, షేక్ బాబు, బుడే, తుమ్మల నాగేశ్వరావు, పఠాన్ ఇమ్రాన్, సైదా, సాల్మన్ రాజు, యాకోబు, మొవ్వా వేణుబాబు, గుర్రం ప్రసాద్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు నగరంలో పర్యటన-నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 24**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు నగరంలో పర్యటన చేసే మార్గాల్లో జిఎంసి, పోలీస్ విభాగాలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఇన్నర్ రింగ్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ నుండి జేకేసి కాలేజి రోడ్ వైపుగా గుజ్జనగుండ్ల సెంటర్, రింగ్ రోడ్, విద్యా నగర్ మెయిన్ రోడ్ వరకు ఏఎస్పీ రమణ మూర్తి, గుంటూరు ఆర్డీఓ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుంటూరు నగరంలో చేపట్టే ర్యాలీ, సభ కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే నేపథ్యంలో సభ జరిగే ప్రాంతాలు, ముఖ్యమంత్రి వచ్చే మార్గాల్లో జిఎంసి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## రేషన్లైజేషన్, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 24:**

ఏపీ జేఏసీ అమరావతి కృష్ణా జిల్లా చైర్మన్ శ్యామ్ నాథ్, గ్రామ వార్డు సచివాల ఉద్యోగుల కృష్ణాజిల్లా నాయకులు జి. గోపిచంద్ కలెక్టర్ కి వినతి. ఈరోజు మంగళవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ ( ఏపీజేఏసీ అమరావతి అనుబంధం) తరుపున కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఐఏఎస్ ని కలిసి సచివాలయ ఉద్యోగుల ప్రధాన సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది.

**వినతిపత్రం లోని అంశాలు:**

1.వార్డు సచివాలయ ఉద్యోగులకు వార్డు టు వార్డు ఆయా ఉలబి పరిధిలో బదిలీలకు అవకాశం కల్పిస్తూ 06 జారీ చేసిన విధంగా రూరల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులకు కూడా సొంత మండలాల్లో ( నేటివ్ పంచాయతీ/ గ్రామ పరిధిలో కాకుండా) బదిలీలు చేపట్టాలని, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ ఉద్యోగులకు ఇబ్బంది కలగకుండా అడ్జెసెంట్ మండలాల్లో పోస్టింగ్ ఇచ్చేలా చేస్తాం అని తెలిపారు.

ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలి అని కలెక్టర్ ని కోరడం జరిగింది.

2. బదిలీలు ప్రక్రియ పారదర్శకంగా జరపాలని, సీనియారిటీ మరియు మెరిట్ ప్రాధిపదికన బదిలీలు నిర్వహించాలని , బదిలీలు/ పోస్టింగ్ ల ప్రక్రియలో రాజకీయ జోక్యం తగ్గేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరడం జరిగింది.

3. అంతర్ జిల్లాలు బదిలీలు కూడా జరపాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళాము. 4. రేషనల్జేషన్ ప్రక్రియలో మిగులు ఉద్యోగులను ఏ డిపార్ట్మెంట్ లోకి తీసుకుంటారో ఇంతవరకు ఉద్యోగులకు సమాచారం లేదని, మిగుల ఉద్యోగుల జాబ్ చార్ట్, డిపార్ట్మెంట్ పరిధి తెలియజేసి ప్రభుత్వం రేషనల్జేషన్ ప్రక్రియ చేయాలని కోరడం జరిగింది. 5. సచివాలయం వ్యవస్థలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్ లోని ఉద్యోగులకు ప్రభుత్వం నిర్దిష్ట జాబ్ చార్ట్, ప్రమోషన్ ఛానల్ కల్పించాలని కోరడం జరిగింది. 6. సచివాలయ ఉద్యోగి పై సింగిల్ కంట్రోల్ అధికారి నియంత్రణ ఉండేలా విధివిధానాలు రూపొందించాలని, సర్వేల నుంచి విముక్తి కల్పించాలని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్ళాము. 7. గత ప్రభుత్వం లో 9 నెలలు ఆలస్యంగా ప్రొబేషన్ డిక్లరేషన్ చేసినందుకు రావలసిన బకాయిలు, నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రభుత్వం మంజూరు చేయాలని, క్వాలిఫికేషన్ ఆధారంగా కనీసం జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ , టెక్నికల్ పే స్కేల్ ఉద్యోగులకు అమలు చేయాలని కోరడం జరిగింది. పై సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా కలెక్టర్ ని కోరడం జరిగింది. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విని, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్ కి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో ఏపీజేఏసీ అమరావతి కృష్ణాజిల్లా చైర్మన్ శ్యామనాథ్ , కృష్ణాజిల్లా సచివాలయ ఉద్యోగుల జిల్లా నాయకులు జి. గోపిచంద్ అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం






**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 24**

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం-2 , పుల్లారిపాలెం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల పరిది లో పోలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము లో మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతు పచ్చిరోట్ట విత్తనాలు అయిన

జనుము, జీలుగ విత్తనాలు వేసి పూతదశ లో నేల లో కలియదున్నడం వల్లన భూసారం పెంచుకోవచ్చని రైతులకు తెలియజేసారు. వేరుశనగ లో ట్రైకోడెర్మ విరిడి ఆవశ్యకతను తెలియజేసారు. ట్రైకోడెర్మా విరిడి ని వేరుశనగ లో విత్తన శుద్ధి కొరకు ,నేలను దున్నిన తర్వాత పశువుల ఎరువు తో కలిపి చల్లుకోవడం ద్వారా మరియు పైపాటుగా వేసుకోవటం ద్వార విత్తనం ద్వార వచ్చే మరియు, నేల ద్వార సంక్రమించె వ్యధులను అరికట్టుకోవచ్చు అని రైతులకు తెలియజేసారు ఈ కార్యక్రమం లో ఏవో సరిత , మున్నంగి జస్వంత్ ఇశ్రా , గ్రామ వ్యవసాయ సహాయకులు జ్యోతి, కుసుమ మరియు రైతులు పాల్గొన్నారు.